www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి


8978701613,70306545

సంపుటి - 2 సంచిక -101 సోమవారం 17 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్‌కి ఆ అవకాశం

- జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ప్రతిపక్షాలకు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం రాలేదు
- మొదటి, రెండు, మూడో లోక్‌సభలో ఈ పదవి ఖాళీగా ఉండేది
- ప్రతిపక్ష నాయకుడి పదవి కేబినెట్ మంత్రితో సమానంగా ఉంటుంది
- కేంద్ర మంత్రితో సమానంగా జీతం, అలవెన్సులు, ఇతర సౌకర్యాలను పొందుతారు
- వసతి, డ్రైవర్‌తో కూడిన కారును అందిస్తారు
- ప్రతిపక్ష నాయకుడికి కూడా సిబ్బంది ఉంటారు



## రెండు విడతల్లో రైతు రుణమాఫీ

- రైతు రుణమాఫీపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం
- విడదల వారీగా రుణమాఫీ అమలు పైన సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది
- ఒకటి రెండు రోజుల్లో నే అధికారికంగా నిర్ణయం వెలువడనుంది.
- జులై 15 నుంచి రూ.50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ.లక్ష.. ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోన్న సర్కారు
- రైతుల్లో 70 శాతం మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా
- తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ
- ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాల అంచనా



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

తెలంగాణలో రైతు రుణమాఫీపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్ ప్రమాణం చేసారు. దీంతో, రుణమాఫీ అమలు మార్గదర్శకాల పైన అధికార యంత్రాంగం ఫోకస్ చేసింది. బ్యాంకర్లతో నూ చర్చలు కొనసాగుతున్నాయి. విడదల వారీగా రుణమాఫీ అమలు పైన సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లో నే అధికారికంగా నిర్ణయం - మిగతా3లో



## ఢిల్లీలో నీటి సంక్షోభం

- జల్ బోర్డు వద్ద నిరసనలో ఉద్రిక్తత!
- జల్ బోర్డు కార్యాలయంపై బీజేపీ కార్యకర్తల దాడి
- ఢిల్లీలో తీవ్రస్థాయిలో నీటి ఎద్దడి
- జల్ బోర్డు వద్ద బీజేపీ కార్యకర్తల నిరసన
- ఖాళీ కుండలతో దాడి
- జల్ బోర్డు కార్యాయంలో కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం

కష్టపడి చదివే తమ పిల్లల

## ఆశలపై నీళ్లు చల్లింది

- పరీక్షా పే కాదు.. నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై మోదీ స్పందించాలి..
- ఓవైపు బీహార్‌లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారు
- ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయి
- ప్రతిసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ విమర్శించారు. ఓవైపు బీహార్‌లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్‌పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోదీ సర్కార్ ఇప్పటి - మిగతా3లో



## బక్రీద్... హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

### జూన్ 17న బక్రీద్ పర్వదినం
### మీర్ ఆలం ఈద్గా ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు

**ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు వాహనాల మళ్లింపు**

**జూ పార్క్, అల్లాహెూ అక్బర్ మసీదు వద్ద పార్కింగ్ సదుపాయం**

ప్రజావినికిడి,(హైదరాబాద్): బక్రీద్ (జూన్ 17) పర్వదినం నేపథ్యంలో హైదరాబాదులోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బక్రీద్ ప్రార్థనలు నిర్వహించే ప్రాంతాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని అధికారులు తెలిపారు. మీర్ ఆలం ఈద్గా ప్రాంతంలో రేపు ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు వాహనాలను దారిమళ్లిస్తామని వెల్లడించారు. ఈ సమయంలో పురానాపూల్, కామాటిపురా, కిషన్ బాగ్ వైపు నుంచి ఈద్గా ప్రార్థనల కోసం వచ్చేవారిని మాత్రమే బహదూర్ పురా క్రాస్ రోడ్ మీదుగా అనుమతిస్తామని అధికారులు వివరించారు. ప్రార్థనల నిమిత్తం వచ్చే వారి వాహనాల పార్కింగ్ ను నెహ్రూ జూ పార్క్, అల్లాహెూ అక్బర్ మసీదు ముందు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. పాతబస్తీలోని పలు రహదారులపై రాకపోకలు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. దాదాపు 1000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు.

## కూరగాయలు

- భారీగా పెరిగిన కూరగాయల ధరలు..
- అల్లాడుతున్న సామాన్య ప్రజలు..
- ఏ వస్తువు టచ్ చేసినా భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు
- పప్పు నుంచి ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు చికెన్ నుంచి అల్లం, వెల్లుల్లి వరకు ఏది చూసినా అధిక ధరలు
- వేసవి దెబ్బతో పాటు దిగుబడి లేక పెరిగిన ధరలతో అల్లాడిపోతున్న అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారస్తులు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. ఏ వస్తువు టచ్ చేసినా భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. పప్పు నుంచి ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు చికెన్ నుంచి అల్లం, వెల్లుల్లి వరకు ఏది చూసినా అధిక ధరలు ఉన్నాయి. గత పది రోజులుగా పెరుగుతున్న ధరలతో మార్కెట్ ధరల బోర్డ్?లో రేట్లు సాధారణం కంటే రెట్టింపుకు చేరుకున్నాయి. వేసవి దెబ్బతో పాటు దిగుబడి లేక పెరిగిన ధరలతో అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారస్తులు ఇద్దరు అల్లాడిపోతున్నారు. ఒకప్పుడు కూరగాయల కొనాలంటే వంద పెడితే సంచి నిండేది. కానీ ఇప్పుడు రూ.500 పెట్టినా రెండు రకాల కూరగాయలు, ఇద్దరు మనుషులకు సరిపోయేవి రావడం లేదు. ఇక కూరగాయలతో - మిగతా3లో





## కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు

- ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లలో మార్పు
- తగిన సంప్రదింపుల ప్రక్రియ, లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లోనూ మార్పులు చేశాం
- ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇసాం
- ఇందుకు అవసరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ అందిస్తుంది
- కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర హోదా) అర్జున్ మేఘ్వాల్

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో జర్నలిస్టు ముత్తయ్య జన్మదిన వేడుకలు..




**ప్రజావినికిడి, (బాలాపూర్):** ఆంధ్రప్రభ పత్రిక జర్నలిస్టు ముత్తయ్య ముదిరాజ్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డిని,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.అనంతరం మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ముత్తయ్య ముదిరాజ్ కి శాలువా కప్పి,కేక్ కట్ చేయించి,మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు డి రమేష్ ముదిరాజ్,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ హమీద్ భాయ్,మహేశ్వరం పీఏసీఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,మహేశ్వర్ మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ,వాసు బాబు,శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 64 కేజీల గంజాయి సీజ్ చేసాం..

### టాస్క్ ఫోర్స్ డీసీపీ..




ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ భవాని నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 64 కేజీల గంజాయి పట్టుకుని సీజ్ చేసామని,ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని టాస్క్ ఫోర్స్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం డీసీపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ,గతంలో ఈ ముగ్గురిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు ఉన్నాయని, ప్రధాన నిందితుడు షేక్ పర్వేజ్ హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌కు చెందినవాడని చెప్పారు. రావులపాలెం, హైదరాబాద్‌లోని లంగర్ హౌస్‌లో పీఎస్‌లో ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయన్నారు. రావులపాలెం ఎన్డీపీఎస్ కేసులో షేక్ పర్వేజ్ అరెస్ట్ అయ్యి రాజమండ్రి జైలులో ఉన్నాడని చెప్పారు. అదే సమయంలో ఓడిశాలోని కలిమెల ప్రాంతానికి చెందిన గంజాయి రైతు దీపక్‌ని కలిశాడని డీసీపీ తెలిపారు.ఏప్రిల్, 2024 నెలలో లంగర్ హౌజ్ ఎన్డీపీఎస్ కేసులో షేక్ పర్వేజ్ జైలు నుండి విడుదలయ్యాడని, బయటకు వచ్చాక సులభంగా డబ్బు సంపాదించాలని ప్లాన్ చేశాడని డీసీపీ రేష్మి పెరుమాళ్ అన్నారు. తన సహచరుల ద్వారా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి రప్పించాలని ప్లాన్ చేశాడని.. ఇందులో భాగంగా దీపక్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో గంజాయిని నగరానికి తెప్పించాడన్నారు. బస్సులో వచ్చిన గంజాయిని షేక్ ఫర్వేజ్ హైదరాబాద్‌లో రిసీవ్ చేసుకునేవాడని చెప్పారు.విశ్వసనీయ సమాచారం మేరకు గంజాయి తరలిస్తుండగా భవాని నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో షేక్ పర్వేజ్‌ను అరెస్ట్ చేశామని.. ముగ్గురు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం భవాని నగర్ పోలీసులకు అప్పగించామని టాస్క్ ఫోర్స్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి పాటుపడతా

### ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి..

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని సన్మానించిన ఈదులపల్లి టిఆర్ఎస్ నాయకులు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని ఈదులపల్లి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి గ్రామ నాయకులు స్థానిక ఎంపీటీసీ మాధవి రవీందర్,వీర్లపల్లి ఎంపిటిసి కాట్నా లతా శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీని సన్మానించారు.పార్టీ గ్రామ అధ్యక్షుడు రాల్లబండి శ్రవన్ గౌడ్, బంటారం గణేష్ గౌడ్,ముత్యాల నర్సింలు గౌడ్, పి.శ్రావణ్ కుమార్,కమ్మరి అశోక్, కమ్మరి శ్రీహరి శ్రీధర్ గౌడ్,జీనుకుంట్ల శేఖర్ గౌడ్,జయ రాములు గౌడ్,జయ రాములు గౌడ్,నరసింహులు, బాలయ్య,నవీన్, శ్రీశైలం,చాకలి శ్రీ శైలం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**



ముస్లిం సోదరులందరికి రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్రమైన బక్రీద్ పండుగ,త్యాగం, సహనం ఇచ్చే సందేశాలకు ప్రతీక అని.. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఆత్మీయ ముస్లీం సోదరులందరు ఈ పండుగ జరుపుకుంటారని అయన అన్నారు.కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అభిలాషించారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల రణరంగంలో జనం మెచ్చిన ఈటెల రాజేందర్ ను అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలలో ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా ప్రజల వద్దకే వచ్చి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమంలో భాగంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో చెట్ల మొక్కలు నాటిన అనంతరం వివిధ కాలనీల సంక్షేమ సభ్యులతో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమావేశమై పార్లమెంట్ ఎన్నికలలో ఆశీర్వదించిన ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తన ఉపన్యాసంలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గ ప్రజానీకం నా పై ఎంత నమ్మకంగా ప్రజలు బాధ్యతగా ఓట్లు వేసి గెలిపించారో అంతే బాధ్యతగా మంచి సంక్షేమ పాలన రాజకీయాలకతీతంగా అందిస్తానని అలాగే తమ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కార్పొరేటర్లకు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నాయకత్వ సహకారంతో చట్టసభల్లో మంచి విప్లవాత్మక మార్పులు చేసే దానిలో మా నాయకుడు ఉంటాడని తల ఎత్తుకునేలా నా నియోజవర్గ ప్రజలు చెప్పుకునే విధంగా పేరు తెచ్చుకుంటానని పేర్కొన్నారు.

నా గెలుపులో కీలక బాధ్యతలు నిర్వహించిన నాయకులకు, కార్యకర్తలకు,వివిధ సంఘాల నాయకులకు, మరియు ఓట్లు వేసిన గెలిపించిన మల్కాజ్గిరి ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామారంగారెడ్డి,కొత్త రవీందర్ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్,వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,వివిధ కాలనీల సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత బానిసలు కావోద్దు..

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి.. సాక్షిత్ రెడ్డి మెమోరియల్ టోర్నమెంట్ లీగ్ 2 టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
యువతకు క్రీడలవల్ల మానసిక శారీర ఎదుగుదలకు తోడ్పడుతుందని, క్రీడల ద్వారా యువత చెడు అలవాట్లకు దూరం అవుతారని ఇలాంటి చెడు అలవాట్లకు బానిసలు కావద్దని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. సక్షిత్ రెడ్డి మెమోరియల్ టోర్నమెంట్ లీగ్ 2 విజేతలకు ఆదివారం స్థానిక ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి లక్ష్మీ దంపతులు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా టోర్నమెంటులో గెలుపొందిన స్ట్రైకర్స్ టీం కు 25వేల మనీ ప్రైస్ ను కెప్టెన్ మహేష్ కు అందజేశారు. అదేవిధంగా రన్నర్ విజేత వారియర్స్ టీం కెప్టెన్ కరుణాకర్ కు 15వేల మనీ ప్రైస్ అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మద్యం, మారకద్రవ్యాల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కరుణాకర్ రెడ్డి వినయ్ రెడ్డి ప్రేమ్ గౌడ్ సాయికుమార్, ఎంపిటిసి మాధవి రవీందర్, మొదళ్ళగుడ మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గం తాజా మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ షఫీ వార్డు మాజీ వార్డు సభ్యులు అబ్బాస్ శీను రాజు సునీత భాగ్యమ్మ యాదమ్మ శ్రీరామ్ ఆంజనేయులు గౌడ్ మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ హనుమంత్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ వెంకటేశ్వర రెడ్డి రఘుపతి రెడ్డి టీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి దామోదర్ రెడ్డి అష్రఫ్ రామచంద్రయ్య రామ్ రెడ్డి రాజేందర్ రెడ్డి వహాబ్ రవీందర్ రెడ్డి రమేష్ గౌడ్ ప్రభాకరరెడ్డి హైదర్ ఖాన్ కృష్ణ గౌడ్ కుమ్మరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ..




ప్రజావినికిడి,(కొత్తపేట):ఆదివారం రోజు కొత్తపేట డివిజన్ ఈషా కన్వెన్షన్ లో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులుగా ఘనవిజయం సాధించిన ఈటల రాజేందర్ ని కాలనీ వాసులు డివిజన్ నాయకులు ఘనంగా సత్కరించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి,ఉప్పల్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదట స్థానిక కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ఈటల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,కొత్తపేట డివిజన్ లో నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు ఈటల అన్నగారికి గెలుపు కోసం నిరంతరం కృషి చేశారని వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని రెండు భారీ మెజారిటీ ఇచ్చిన డివిజన్ గా కొత్తపేట ఉందని రాబోయే రోజుల్లో ఈటల రాజేందర్ అన్న గారి ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొత్తపేట డివిజన్ మీద, కొత్తపేట డివిజన్ ప్రజల మీద ఉండాలని కోరారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎంపీగా నన్ను గెలిపించి నా గెలుపులో భాగస్వామ్యమైన కొత్తపేట డివిజన్ ప్రజలందరికీ కార్పొరేటర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత మెజారిటీ ఇచ్చిన డివిజన్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరియు మల్కాజ్గిరి లో ఏ ఇంటికి ఆ ఇల్లే, ఏ కాలనీకి ఆ కాలనీ పట్టు పట్టి, జట్టు కట్టి ఈ విజయాన్ని నాకు చేకూర్చారు.ఈ విజయం మల్కాజ్ గిరి ప్రజలకు అంకితమనిఈటల గెలిస్తేనే మేము గెలిచినట్టు, ఈ నియోజకవర్గానికి అవసరమైతే కొట్లాడుతాడు... వీలైతే డబ్బులు తెచ్చి అభివృద్ధి చేస్తాడాని ఏ విశ్వాసాన్ని నామీద ఉంచారో అది సంపూర్ణంగా నిలబెడతానని హామీ ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏ డబ్బు వచ్చిన ఆ డబ్బుకు ఓనర్లు మనమే.ఎవరు ఆరాటపడ్డ ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రయత్నం చేస్తారు తప్ప దాని కంటే భిన్నంగా ఉండరు. నిత్యం అసెంబ్లీలో కొట్లాడుతూ, ఉండేవాడిని. నలుగురు ముఖ్యమంత్రులతో కొట్లాడాను. సభలో కొట్లాడేది దరఖాస్తు పట్టుకుని ముఖ్యమంత్రి దగ్గరికి పోయేది.

ఇప్పటిదాకా సభ జరగనివ్వక పోతివి కదా నీకు ఎందుకు ఇవ్వాలి పైసలు అనేవారు, నువ్వు ముఖ్యమంత్రి కావచ్చు నీ పార్టీకి ముఖ్యమంత్రివి కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రివి అని చెప్పేవాడినని అన్నారు. మల్కాజ్గిరి సమగ్ర పురోభివృద్ధి మీ భాగస్వామ్యం లేకుండా సాధ్యం కాదు మీతో కలిసి నేను ముందుకు నడుస్తాను. నేను మీ కళ్ళలో కదలాడే బిడ్డగా ఉంటాను.ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తాననీ కొత్తపేట డివిజన్ అభివృద్ధి కోసం కార్పొరేటర్ పవన్ తో కలిసి పని చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కాలనీ అధ్యక్షులు అలాగే భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, నాయకులు సుందర్ నారాయణ,జంగారెడ్డి, అశ్విన్ సింగ్,వజీర్ కుమార్,ఉపేందర్ సింగ్,శివ చారి,తోట మహేందర్ యాదవ్, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టపడి చదివే తమ పిల్లలు ఆశలపై నీళ్లు చల్లింది

-మొదటిపేజీ తరువాయి

వరకు స్పందించకపో వడం దారుణమని మండిపడ్డారు. ప్రతిసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు, లక్షలాదిమంది తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రాసిన బహిరంగ లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం ఎన్నోరకాల అనుమానాలకు తావిస్తోందన్నారు. అందులోనూ ఒకే సెంటర్ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే.. పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోందని అన్నారు. ఒక్క మార్కు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయని, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. అలాంటిది.. ఇంత ఒకే సెంటర్‌లో ఇంతమంది విద్యార్థులకు పెద్దమొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. అలాగే ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించటం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు.. అసలు ఈ వ్యవహారం బయటకు రాగానే పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించాల్సిన కేంద్రం ప్రభుత్వం ఎందుకు ఈ అంశాన్ని ఇప్పటిదాకా పట్టించుకోలేదని నిలదీశారు. పైగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

లక్షలాది మంది విద్యార్థులు ఎన్ని ఫిర్యాదులు చేసిన కేంద్రం స్పందించలేదని, పలువురు ప్రముఖులు సుప్రీంకోర్టులో కేసు వేసినా ఒక్క వివరణ కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని కేటీఆర్ అన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంత వరకు కూడా కేంద్రం ఈ అంశాన్ని పట్టించుకోకపోవటం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చాలా చిత్రమైన



సమాధానాలు చెప్పిందన్నారు. ఈ ఏడాది 1563 మందికి గ్రేస్ మార్కులు కలిపినట్లు చెబుతోందని, అసలు నీట్ లాంటి ఎగ్జామ్‌లకు గ్రేస్ మార్కులు కలిపే విధానమే లేదని, అయినప్పటికీ ఎందుకిలా చేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 1563 మంది విద్యార్థులకే ఎందుకు గ్రేస్ మార్కులు ఇచ్చారో%ా%. దానికి ఏ ప్రాతిపదికను తీసుకున్నారో స్పష్టం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ం4, -1 విధానం ఉండే ఈ ఎగ్జామ్‌లో సాధ్యం కాని విధంగా కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావటం కూడా మొత్తం గ్రేస్ మార్కుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఈ మొత్తం అంశం వివాదం కావటంతో ఇప్పుడు ఎన్టీఏ 1563 మందికి విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చామని వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిందన్నారు. గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని లేదంటే గ్రేస్ మార్కులు లేకుండా ఉన్న ర్యాకింగ్‌నే జత చేస్తామని పూటకో మాట మాట్లాడుతోందని మండిపడ్డారు.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను ప్రమాదంలోకి నెట్టి ఇప్పుడు వాస్తవాలు బయటకు రాకుండా నానాతంటాలు పడుతున్నారని మండిపడ్డారు.

ఒక్క గ్రేస్ మార్కుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టంచేశారు. దీనికి బలం చేకూరే విధంగా గుజరాత్, బీహార్ లో పోలీసులు నీట్‌లో అవకతవకలు పాల్పడిన కొంతమందిని అరెస్ట్ చేశారని, వరుసగా బయటపడుతున్న వివాదస్పద వ్యవహారాల కారణంగా నీట్ ఎగ్జామ్ తీరుపై విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా నీట్ ఎగ్జామ్‌ను పెద్దసంఖ్యలో విద్యార్థులు రాశారని, నీట్ లో జరిగిన గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా తెలంగాణ విద్యార్థులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు మన రాష్ట్ర ఎంపీలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలు ఎన్డీఏ సర్కారుపై ఒత్తిడి తేవాలని కోరారు. ఇంత జరుగుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాల్సిన అవసరముంది. లక్షలాది విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన ఈ అంశంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వెంటనే ప్రధాని దీనిపై స్పందించి మొత్తం అవకతవకలకు బాధ్యులెవరన్నది దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.. నీట్ లో జరిగిన అవకతవకల కారణంగా నష్టపోయిన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, వారికి న్యాయం చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందులో ఎన్టీఏ %చీూా -% పాత్ర పై అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీలకు పాల్పడిన వారితోపాటు.. అక్రమంగా లబ్దిపొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యంత ప్రతిష్టాత్మక నీట్ ఎగ్జామ్ మాత్రమే కాదు%ా% దేశంలోని ఎన్నో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఎన్టీఏ ఆధ్వర్యంలోనే జరుగుతున్నందున తాజాగా బయటపడ్డ వివాదస్పద అంశాల కారణంగా దానిపై విద్యార్థులు నమ్మకం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నారు.. నీట్ లో అక్రమాల కారణంగా కష్టపడి చదివిన మన విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా అసలు ఊరుకునే ప్రసక్తే లేదని, వారి తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టంచేశారు.

# గత సర్కారు నిర్లక్ష్యం: రేవంత్ సర్కారుకు తేల్చేసిన కేంద్రం

ప్రజావినికిడి,(హైదరాబాద్):

తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం సీరియస్ అయ్యింది. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. జూన్ 30 నాటికి కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తెలంగాణ సర్కారుకు స్పష్టం చేసింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి 11 బ్లాకుల జియాలాజికల్ నివేదికలను పంపినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

వీటిలో ఐదు సున్నపురాయి, ఐదు ఇనుప ఖనిజం, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు వెల్లడించారు. గనుల వేలంపై కేంద్ర గనుల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు గుర్తు చేసినప్పటికీ.. ఒక్క బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 30 నాటికి కచ్చితంగా కనీసం ఆరింటికి వేలం పూర్తిచేయాలని సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర మంత్రిత్వశాఖ లేఖ రాసింది.

ఈ విషయంలో విఫలమైతే, ఆ ప్రక్రియను కేంద్రమే చేపట్టాల్సి వస్తుందని తేల్చి చెప్పింది. కాగా, దేశంలో గనుల వేలం(మినరల్ బ్లాక్స్ ఆక్షన్) ప్రక్రియ 2015లో ప్రారంభమైంది. 2021లో ఈ నిబంధనలను సవరించారు. వాటి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట గడువులోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలి. లేని పక్షంలో వాటిని నిర్వహించే అధికారం కేంద్రానికి వస్తుంది. ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా 354 ప్రధాన మినరల్ బ్లాక్‌లను వేలం వేశారు. 48 చోట్ల ఉత్పత్తి ప్రారంభమైంది. దీంతో సదరు రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పెరిగింది.

ఈ క్రమంలోనే, తెలంగాణలో మేజర్, మైనర్ మినరల్ బ్లాకులను వేలం పద్ధతిలో కేటాయించేందుకు గనులశాఖ సిద్ధమైందని, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ఇటీవల తెలిపాయి. ఖనిజాల వారీగా ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి పంపినట్లు వెల్లడించారు. ఇందులో మూడు సున్నపురాయి బ్లాకులు కాగా, మరో 12 చిన్నతరహా ఖనిజాలని తెలిసింది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం రాగానే వేలం ప్రక్రియను ప్రారంభించాలని గనుల మంత్రిత్వ శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేలంలో అర్హత సాధించిన వారికి ఆయా గనుల్ని 20 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చే అవకాశం ఉంది.

# రెండు విడతల్లో రైతు రుణమాఫీ

-మొదటిపేజీ తరువాయి

వెలువడనుంది.

ప్రభుత్వం కసరత్తు తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీకి సిద్ధం అవుతోంది. జులై 15 నుంచి దశలవారీగా రుణమాఫీ చేయాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నారు. గడువు సమీపిస్తుండటంతో రైతు రుణమాఫీకి ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. జులై 15 నుంచి రూ. 50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ.లక్ష.. ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోంది. రైతుల్లో 70 శాతం మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా. తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ సాగుతోంది. రైతుల రుణమాఫీ అమలు కోసం వృథాగా ఉన్న



ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో కుదువపెట్టి లోన్లు తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

## నిధుల కోసం మార్గాలు

ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాల అంచనా. ఆగస్టులోగా ఆ మేర రుణాలు తీసుకుంటేనే స్కీమ్ ల అమలు సాధ్యమని సమాచారం. బాండ్ల విక్రయం ద్వారా అప్పు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ఏప్రిల్, మేలో రూ. 8,246 కోట్లు సేకరించగా.. మరో రూ. 2వేల కోట్లు 3 రోజుల్లో తీసుకోనుంది. ఈ ఏడాది కోటాలో మరో రూ. 30 వేల కోట్లు తీసుకునేందుకు ఆర్బీఐ అంగీకరిస్తుందా అనేది సందేహంగా మారుతోంది. దీంతో, బ్యాంకుల్లో కుదువపెట్టి లోన్లు తీసుకోవాలని భావిస్తున్నది. ఇట్లయితే రైతుల పంట రుణాలన్నీ ఒకేసారి మాఫీ చేయొచ్చని, ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే తనఖాపెట్టిన భూములను మెల్లమెల్లగా విడిపించుకోవచ్చని ఆలోచన చేస్తున్నది.

విడతల వారీగా అమలు ఆగస్టు 15వ తేదీలోగా రూ. 2 లక్షల లోపు క్రాప్ లోన్లు మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నిధుల సర్దుబాటు కోసం అన్ని మార్గాలను సర్కార్ అన్వేషిస్తున్నది. ఆర్థిక శాఖ ఇప్పటికే పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచింది. కొన్ని భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా కనీసం రూ. 15 వేల కోట్ల నుంచి రూ. 20 వేల కోట్ల వరకు ఏకకాలంలో సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆర్బీఐ గవర్నర్?తో ఉన్నతాధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం వెలువడే అవకాశం కనిపిస్తోంది.

## కూరగాయలు



-మొదటిపేజీ తరువాయి

చికెన్ కూడా పోటీ పడుతుంది. కేజీ రూ. 300కు దగ్గరలో ఉన్న చికెన్ ధరలతో అటు కూరగాయలు కొనలేక.. ఇటు చికెన్ తినలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సామన్యులు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పచ్చడి అన్నం తప్పేలా లేదంటున్నారు మధ్యతరగతి ప్రజలు. ఇక అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించే టమాటా ధర ఇప్పటికే హాఫ్ సెంచరీకి చేరింది. రేపో మాపో సెంచరీకి చేరువగా దూసుకుపోతోంది. టమాటా ధరలను చూస్తే వంట గదిలో స్టవ్ వెలిగించకుండానే మంటలు వస్తున్నాయి. రైతు మార్కెట్లో కేజీ రూ. 50 గా విక్రయించబడుతున్న టమాటా ధర రిటైల్ మార్కెట్లో రూ. 60 నుంచి రూ. 70 పలుకుతోంది. రాబోయే రోజుల్లో దీని ధరలు ఎంత పెరుగుతాయో అన్న ప్రశ్న ప్రతిఒక్కరిలో రేకెత్తుతోంది. ఇక మిగతా కూరగాయలు పరిస్థితి కూడా ఇలానే ఉన్నాయి. పచ్చిమిర్చి కేజీ రూ. 44 ఉంటే, కాకరకాయ రూ. 48, బెండ రూ. 30 ,బీరకాయ రూ. 44, క్యాలీఫ్లవర్ రూ. 40 , క్యారెట్ రూ. 45, బంగాళదుంపలు రూ. 35, ఉల్లిపాయలు రూ. 36 ,అల్లం రూ. 194, వెల్లుల్లి రూ. 220 ఉంది. ఇవన్నీ రైతు మార్కెట్ ధరలు అయితే రిటైల్ మార్కెట్?లో ఇంతకు మించి ఉన్నాయి. ఎండ దెబ్బ.. సకాలంలో వర్షం లేకపోవడం.. దిగుబడి లేకపోవడం ఇలా అనేక కారణాలతో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. నెలాఖరు వరకు ఈ పరిస్థితి ఇలాగే ఉంటుందని.. రాబోయే రోజుల్లో టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిపాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు మార్కెట్ వర్గాలు.

## అరుణాచలం, సింహాచలం తరహాలో యాదాద్రిలో గిరి ప్రదక్షణ.. ఈ నెల నుంచే ప్రారంభం..!



గుడికి వెళ్లిన వారు ముందుగా గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి ఆలయంలోపలికి వెళ్లడం ఆనవాయితీ. తాము దర్శించే దేవస్థానం ఉన్న క్షేత్రానికంతటికీ ప్రదక్షిణ చేయటం సంప్రదాయం. గిరి ప్రదక్షిణ అనగానే మనకు గుర్తుకువచ్చేది 14 కిలోమీటర్ల అరుణాచల గిరిప్రదక్షిణ. మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని భక్తులు గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం ఏళ్లుగా సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ యాదాద్రి గిరి ప్రదక్షణకు కూడా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. యాదగిరిగుట్ట కొండపై జ్వాలా నారసింహుడు, గండభేరుండ నారసింహుడు, యోగ నారసింహుడు, ఉగ్ర నరసింహుడు, లక్ష్మీ నరసింహుడు స్వయంభువులుగా వెలసిన పంచ నారసింహక్షేత్రంగా ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఏళ్లుగా స్థానిక భక్తులు మాత్రమే గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతోంది. అయితే 2016లో కోట్లాది రూపాయలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. ఈ దివ్యక్షేత్రాన్ని దేశంలోని ఇతర దివ్యక్షేత్రాల్లోని మరే ఆలయానికీ తీసిపోని రీతిలో వివిధ శిల్పకళా శైలుల వైభవం ఒకేచోట భక్తులకు కనువిందు చేసేలా అత్యంత అపురూపంగా పునర్నిర్మించారు. ఆలయ పూనర్ నిర్మాణంతో గిరి ప్రదక్షణ చేసేందుకు భక్తులకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడగానే యాదగిరిగుట్టలో ఉన్న పాత ఆచారాలను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో బాగానే కొండపై స్వామివారి సన్నిధిలో భక్తులకు బస చేసే అవకాశం, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం, కొండపైకి ఆటోలను అనుమతించడం వంటి అంశాలను పునరుద్ధరించింది.

## హైదరాబాదులో జగన్ నివాసం వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం జీహెచ్ఎంసీ అధికారి బదిలీ

లోటస్ పాండ్‌లో జగన్ నివాసం వద్ద కొన్ని కట్టడాల కూల్చివేత

జోనల్ కమిషనర్ హేమంత్ ను జీఏడీలో రిపోర్ట్ చేయాలన్న జీహెచ్ఎంసీ కమిషనర్

ఉన్నత అధికారుల ఆదేశాలు లేకుండానే కూల్చివేతలు...?



హైదరాబాదు లోటస్ పాండ్ లోని ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద నిన్న కొన్ని అక్రమ కట్టడాలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బోర్కాడే హేమంత్ సహదేవరావును బదిలీ చేశారు. బోర్కాడే హేమంత్ సహదేవరావు సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) వద్ద రిపోర్ట్ చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు. జగన్ నివాసం వద్ద ఫుట్ పాత్ లను ఆక్రమించి సెక్యూరిటీ అవుట్ పోస్టులను నిర్మించారని, తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయన్న ఫిర్యాదులతో ఈ కట్టడాలను కూల్చినట్టు తెలుస్తోంది. ఈ కూల్చివేతలకు ఉన్నతాధికారుల ఆమోదం తీసుకోకుండానే ముందడుగు వేయడం పట్ల తెలంగాణ సర్కారు తీవ్రంగా పరిగణించింది. అయితే, లోటస్ పాండ్ లో జగన్ నివాసానికి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మంత్రి నిర్దేశించిన మేరకే జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఈ కూల్చివేతలకు ఉపక్రమించినట్టు సమాచారం.

# ఆగస్టు 1న వడ్డింపు..!




రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ విలువల పెంపుకు నిర్ణయం..
బహిరంగ మార్కెట్, రిజిస్ట్రేషన్ విలువల పరిశీలన..
హైవేలు,వాణిజ్య ప్రాంతాల్లో వేర్వేరు ప్రతిపాదనలు..
18 నుంచి పరిశీలన,24న జాబితా..
విలువ ఎక్కువున్నచోట భారీగా సవరణలు..
షాద్ నగర్ లో పాత ధరలకే రిజిస్ట్రేషన్ల కోసం జనాలు సిద్ధం..
ఆగస్టు 1 లోపే రిజిస్ట్రేషన్ల కోసం తాపత్రయం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్రంలో సవరించిన స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ విలువలు ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. వాటిని ప్రతిపాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విలువల నిర్ధారణ కమిటీలను ఏర్పాటు చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కమిటీలు ఈనెల 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర స్థాయికి వెళ్లనున్నాయి. అక్కడ జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీలను తెలుసుకోనున్నాయి. అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించనున్నాయి. వాటిని పరిశీలించి జూలై 24న రిజిస్ట్రేషన్ విలువల తుది జాబితాను సర్కారు ప్రకటించనుంది.సదరు వివరాలను జూలై 31 నాటికి కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయనుంది. ఈ మేరకు స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ విలువల సవరణకు మార్గదర్శకాలు వెలువడ్డాయి. గ్రామీణ ప్రాంతాల కమిటీలో చైర్మన్‌గా ఆర్డీవో, సభ్యులుగా ఎమ్మార్వో, ఎండీవో,జిల్లా రిజిస్ట్రార్,ఆడిట్ సబ్ రిజిస్ట్రార్,కన్వీనర్‌గా సంబంధిత సబ్ రిజిస్ట్రార్‌ను నియమించారు.
పట్టణ ప్రాంతాల కమిటీలో చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, సభ్యులుగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, సంబంధిత మునిసిపల్ కమిషనర్,కన్వీనర్‌గా సబ్ రిజిస్ట్రార్‌ను నియమించారు. కంటోన్మెంట్‌లో కలెక్టర్ చైర్మన్‌గా కమిటీని నియమించారు.ఈ కమిటీలు తమ తమ పరిధిలో వ్యవసాయ భూములు, స్థలాలు, అపార్ట్‌మెంట్లు తదితరాల స్థిరాస్తుల విలువలు బహిరంగ మార్కెట్‌లో ఎంత ఉన్నాయి!? వాటి వాటి రిజిస్ట్రేషన్ విలువలు ఎంత ఉన్నాయనే విషయాన్ని పరిశీలిస్తుంది.ధరలకు సంబంధించిన వివరాల కోసం స్థానిక సంస్థలు, తహశీల్దారులను సంప్రదించనుంది. మార్కెట్ విలువలు తెలుసుకునేందుకు వివిధ మార్గాల ద్వారా అవసరమైన నివేదికలు సేకరించనుంది. అంతరం

## గ్రామీణ ప్రాంతాల్లో..

గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులకు సమీప ప్రాంతాల్లోని భూములు, ఇళ్లు, ఇళ్ల స్థలాల మార్కెట్ రేట్లను సదరు కమిటీలు తెలుసుకోనున్నాయి. పరిశ్రమల కోసం ఏర్పాటు చేసిన సెజ్‌ల సమీపంలోని స్థలాల మార్కెట్, రిజిస్ట్రేషన్ విలువల వ్యత్యాసాన్ని గుర్తించనున్నాయి. వ్యవసాయేతర కార్యక్రమాలు (అభివృద్ధి) చేపట్టేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించనున్నాయి. వాటి సమీప, పక్క పక్కనే ఉన్న గ్రామాల్లోని భూముల ధరలను తెలుసుకొని వాటికి అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను సవరించనున్నాయి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి, వాటిలో నుంచి వెళ్తున్న జాతీయ, రాష్ట్ర రహదారులను గుర్తించనున్నాయి. వాటి సమీపంలో లే అవుట్‌లు చేసిన ప్రాంతాలు, భవిష్యత్‌లో అందుకు అవకాశం ఉన్న గ్రామాలను కూడా గుర్తించనున్నాయి. అక్కడికి సబ్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నేరుగా వెళ్లి మార్కెట్ ధరలను తెలుసుకోనున్నారు. రెవెన్యూ అధికారులు, రియల్ వ్యాపారులతో మాట్లాడనున్నారు. వెంచర్లకు సంబంధించిన బ్రోచర్లు, వివిధ ప్రచార ప్రకటనలను పరిశీలించి, మార్కెట్ విలువలను తెలుసుకోనున్నారు. గ్రామాల మధ్య రియల్ ఎస్టేట్ లావాదేవీల వ్యత్యాసాన్ని గుర్తించనున్నారు. ఒక ప్రాంతంలో ఎక్కువ ధర ఉండి.. రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతూ సమీప గ్రామ పరిధిలో తక్కువ రిజిస్ట్రేషన్ విలువ ఉంటే అక్కడి తేడాను గుర్తిస్తారు. ఇలాంటి గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటారు.

## పట్టణ ప్రాంతాల్లో..

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నివాస స్థలాలు, ఇళ్లు, ప్లాట్ల ధరలను కమిటీలు తెలుసుకోనున్నాయి. ప్రధాన రహదారులకు ఆనుకొని ఉన్న వాణిజ్య ప్రాంతాలు, కాలనీలు, విల్లాలు, క్లబ్‌లు ఉన్న ప్రాంతాల్లో వివిధ స్థాయిలో రిజిస్ట్రేషన్ విలువలు ఉండేలా ప్రతిపాదనలు చేయనున్నాయి. మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లోని భూములు, ప్లాట్లు, కాలనీల్లో ఉన్న ధరలను పరిశీలించనున్నాయి. వాస్తవానికి ఇక్కడ బహిరంగమార్కెట్‌కు, రిజిస్ట్రేషన్ చార్జీలకు భారీ తేడా ఉంది. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో ఎకరా భూమి ధర బహిరంగ మార్కెట్లో కోట్లలో ఉంటే.. రిజిస్ట్రేషన్ విలువ వేలల్లో ఉంది. చేవెళ్లలో ఎకరా భూమి ధర రూ.2 కోట్లు పలుకుతుంటే.. రిజిస్ట్రేషన్ విలువ రూ.42లక్షలే ఉంది. మేడ్చల్ జిల్లాలో ఏ ప్రాంతం తీసుకున్నా బహిరంగ మార్కెట్ ధర ఎకరం కోట్లలోనే ఉంది. జూబ్లీహిల్స్‌లో గజం విలువ 3లక్షలు ఉంటే రిజిస్ట్రేషన్ విలువ రూ.90 వేలే.ఇలాంటి వ్యత్యాసాలు లేకుండా రిజిస్ట్రేషన్ విలువలను సవరిస్తూ అంచనాలు రూపొందించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అదేవిధంగా షాద్ నగర్ ప్రాంతంలో కూడా భూముల విలువ కోట్లలోనే ఉంది. దీంతో బహిరంగ మార్కెట్ విలువతో పోల్చుకుంటే ఎక్కువ వ్యత్యాసం ఉండడంతో ప్రస్తుతం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనుంది ఈ నేపథ్యంలో ఆగస్టు ఒకటి నుండి కొత్త ధరలు అందుబాటులోకి రానున్నాయి రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే అవకాశం ఉంది.

తక్కువగా ఉన్నచోట కొద్దిగానూ.. ఎక్కువగా ఉన్నచోట భారీగాను రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని ఆయా కమిటీలు సిఫారసు చేయనున్నాయని తెలుస్తోంది. వీటిని ప్రభుత్వం ఉన్నతస్థాయిలో పరిశీలించి, సవరింపుపై తుది నిర్ణయం తీసుకోనుంది.

## షాద్ నగర్ లో పాత ధరలకే రిజిస్ట్రేషన్ల కోసం సిద్ధం



ఆగస్టు ఒకటి నుండి పెరుగుతున్న రిజిస్ట్రేషన్ చార్జీల కారణంగా షాద్ నగర్ లో చాలామంది తమ భూములను ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రభుత్వం ఆగస్టు ఒకటి నుండి రిజిస్ట్రేషన్ల విలువ పెంచుతుందన్న సమాచారంతో అటు రియాల్టర్లు ఇటు సామాన్య ప్రజలు స్థిరచరాస్తుల విషయంలో రిజిస్ట్రేషన్ ల కోసం పత్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఆగస్టు ఒకటి లోపు ఉన్న సమయంలో ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు అయ్యే అవకాశం ఉంది.

# ఎస్సి సామాజిక వర్గం లేదనుకుంటున్నారా..? బీసీ వర్గాలే ఖైరతాబాద్ ను ఎల్తున్నారా!

బి.ఆర్.ఎస్.పి ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఖైరతాబాద్ నియోజకవర్గ కాంట్రిస్టేడ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తలారి శంకర్ దాస్ సూటి ప్రశ్న...

ప్రజావినికిడి,(ఖైరతాబాద్):
జూన్ 15, మొత్తం మీద దళిత సామాజిక వర్గం నాయకులు సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘ నాయకులు ప్రశ్నించే సమయం వచ్చిందని బి.ఆర్.ఎస్.పి ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఖైరతాబాద్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తలారి శంకర్ దాస్ సూటిగా ప్రశ్నించారు. ఖైరతాబాద్ వినాయక ఉత్సవాలు జరుగుతున్నప్పుడు ఎస్సీ సామాజిక వర్గ, ముస్లిం సామాజిక వర్గం త్యాగం చేయట్లేదా అని అన్నారు.ఎలక్షన్ ఉన్నప్పుడు, ఓట్లు కావాలన్నప్పుడు అన్ని పార్టీల నాయకులు ఖైరతాబాద్ మసీదు వద్ద మైనార్టీలను ఓట్లు అడగలేదా అని అన్నారు. వాళ్ళు ఓట్లు మటుకు కావాలి కానీ, ఎస్సీలు మైనార్టీలను కలుపుకోవడానికి మతం అడ్డు వస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలు ఖైరతాబాద్ వినాయకుని దగ్గర సేవా కార్యక్రమం చేయలేదా అని అడిగారు.దళితుల్ని ముస్లిం మైనారిటీలను ఓటు బ్యాంకుకే పరిమితంగా చేస్తున్నారని, దళితుల్ని ముస్లిం మైనారిటీలను ప్రతి కార్యక్రమంలో కలుపుకోవాలని, అప్పుడే బహుజన సమాజ సామాజిక సమానత్వం ఏర్పడుతుందన్నారు. మనల్ని చులకన భావంతో చూస్తున్నటువంటి నాయకులకు గట్టిగా సమాధానం చెప్పాలని బి.ఆర్.ఎస్.పి ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్, నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తలారి శంకర్ దాస్ పిలుపునిచ్చారు.



## నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతసభ..

ప్రజావినికిడి,(నాగోల్):
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులుగా గెలిచి మొదటి సారి ఎల్బీనగర్ నియోజకవర్గ అసెంబ్లీ లో నాగోల్ డివిజన్ శుభం కన్వెన్షన్ వద్ద కార్యకర్తలను, నాయకులను అలాగే కాలనీ వాసులను కలిసేందుకు విచ్చేసిన ఈటల రాజేందర్ తో పాల్గొన్న నాగోల్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అలాగే కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్,బి.ఎన్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ నాయకులు మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది :ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనం నందు నివాసం ఉంటున్న రమణి మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త ఛాతిరి మధు సాగర్,రాకేష్ ఠాగూర్ గార్లు పాల్గొన్నారు.



బాధిత అన్న లింగం కు 1,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# మోదీ వచ్చిన చోటల్లా మేం గెలిచాం

**ముంబై:** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష 'మహా వికాస్ అఘాడి'కి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంవీఏ నేతలు శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, పృథ్వీరాజ్ కపూర్ సంయుక్తంగా శనివారంనాడు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడైతే రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించారో అక్కడ తాము గెలిచామని ఈ సందర్భంగా శరద్ పవార్ అన్నారు. ఎంవీఏకు అనుకూలంగా రాజకీయ వాతావరణాన్ని మోదీ సృష్టించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నానని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనాతా పార్టీకి, ఎన్డీయేకు గట్టి దెబ్బ తగిలిన మూడు రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. 2022 జూన్‌లో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు ఏర్పడి, చీలిక గ్రూపులు బీజేపీతో చేతులు కలిపి అధికారంలోకి వచ్చిన అనంతరం మహారాష్ట్రలో జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 9 సీట్లు గెలుచుకుంది. 2019లో బీజేపీ 23 సీట్లతో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల కమిషన్ డాటా ప్రకారం, మోదీ ప్రచారం చేసిన మెజారిటీ సీట్లలో ఎన్డీయే ఈసారి విజయం సాధించడంలో విఫలమైంది. మహారాష్ట్రలోని 18కి పైగా లోక్‌సభ స్థానాల్లో మోదీ ప్రచారం చేశారు. వాటిలో 15 సీట్లలో ఎన్డీయే ఓటమి చవిచూసింది.

**అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసే పోరాటం..**

కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'మహా వికాస్ అఘాడి' కలిసే పనిచేస్తుందని శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ థాకరే శనివారంనాడు జరిగిన మీడియా సంయుక్త సమావేశంలో తెలిపారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో బాసటగా నిలిచిన సిటిజన్ గ్రూపులు, వివిధ యూట్యూబ్ ఛానెళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ, తమ కూటమిలో ఎక్కువ-తక్కువలు లేవని,



ప్రతి అసెంబ్లీ సీటును పరిగణనలోకి తీసుకుని సీట్ల షేరింగ్‌పై నిర్ణయాలు తీసుకుంటామని, ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపామని చెప్పారు.

**నన్ను వీడి వెళ్లిన వాళ్లను మాత్రం... తెగేసి చెప్పిన ఉద్ధవ్ థాకరే**

ముంబై: మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష 'మహా వికాస్ అఘాడి' విజయం ఆరంభం మాత్రమేనని, ముగింపు కాదని శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విపక్ష కూటమి కలిసే పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఏక్‌నాథ్ షిండే శిబిరంలోని నేతలను తిరిగి పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం 'మహా వికాస్ అఘాడి' తరఫున ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్ పృథ్వీరాజ్ చవాన్ ఇతర కూటమి నేతలు శనివారం తొలిసారి మీడియా సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు.

**రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటమిది..**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు రాజ్యంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జరిగే ఎన్నికలుగా ఉద్ధవ్ అభివర్ణించారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్నది మోదీ ప్రభుత్వమని, ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వంగా మారిందని అన్నారు. ఎంతకాలం ఈ ప్రభుత్వం మనుగడ సాగిస్తుందో చూడాల్సిందేనని పేర్కొన్నారు. ఎంవీఏ తప్పుడు ఆరోపణలు చేసిందంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఉద్ధవ్ తోసిపుచ్చారు. "మోదీ ఏమన్నారు? మంగళసూత్రాల ప్రస్తావన సరైనదేనా? 400 సీట్లు గెలుస్తామని చెప్పుకున్నారు. మంచిరోజులు వస్తాయన్నారు, మోదీ గ్యారెంటీలు ఏమయ్యాయి?" అని ఆయన ప్రశ్నించారు. గతంలోని తమ 'ఎంవీఏ' ప్రభుత్వాన్ని దేవెంద్ర ఫడ్నవిస్ మూడు కాళ్ల రిక్షాతో పోల్చారని, ఇప్పుడు కేంద్రంలోని బేజేపీ పరిస్థితి సరిగ్గా మూడు కాళ్ల రిక్షా మాదిరిగానే ఉందని ఎద్దేవా చేశారు.

## మోదీ సర్కార్ ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చు



**న్యూఢిల్లీ:** నరేంద్ర మోదీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం పొరపాటున అధికారంలోకి వచ్చిందని, అది త్వరలోనే కుప్పకూలుతుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు మోదీ మైనారిటీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అది ఏ సమయంలోనైనా కూలిపోవచ్చని అన్నారు. "కేంద్రంలో బలహీనమైన, కిచడీ ప్రభుత్వం ఉంది. పేకముక్కల్లా ఎప్పుడైనా కుప్పకూలొచ్చు. అయితే ఎప్పుడు అనేదే ప్రశ్న. ఏం జరుగుతుందో చూద్దాం" అని ఖర్గే పేర్కొన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూలిపోవచ్చని మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించడం ఇదే మొదటిసారి కాదు. ఎన్నికల ఫలితాల అనంతరం కూడా సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని 'ఇండియా' కూటమి తీసుకుంటుందని చెప్పారు. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, ఏక్‌నాథ్ షిండే వండి భాగస్వాములతో కలిసి మెజారిటీ మార్క్ (272)ను దాటింది. నరేంద్ర మోదీ రాజకీయ కెరీర్‌లో బీజేపీ సొంతగా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లు గెలుచుకోకపోవడం ఇదే ప్రథమం. కాగా, 2019లో 52 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎన్నికల్లో 99 సీట్లు గెలుచుకుని తమ బలాన్ని పెంచుకుంది. కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' బ్లాక్ 234 సీట్లు గెలుచుకుని లోక్‌సభలో బలమైన విపక్షంగా నిలిచింది.

## మద్యం మత్తులో రైలు బెర్త్‌పై జవాన్ మూత్ర విసర్జన.. కింది బెర్త్‌లోని మహిళపై పడటంతో ఫిర్యాదు



**న్యూఢిల్లీ:** రైలులోని అప్పర్ బెర్త్‌లో నిద్రించిన జవాన్ మద్యం మత్తులో మూత్ర విసర్జన చేశాడు. కింది బెర్త్‌పై నిద్రించిన మహిళపై మూత్రం పడటంతో ఆమె ఫిర్యాదు చేసింది. రైల్వే, ఆర్పీఎఫ్ స్పందించకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌కు ప్రయాణించిన గోండ్వానా ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ సంఘటన జరిగింది. ఒక సైనికుడు బీ 9 కోచ్‌లోని అప్పర్ బెర్త్ 24పై నిద్రించాడు. మద్యం మత్తులో నిద్రలోనే మూత్ర విసర్జన చేశాడు. కాగా, లోవర్ బెర్త్ 23లో ఏడేళ్ల కుమారుడితో కలిసి నిద్రించిన మహిళపై మూత్రం పడింది. దీంతో తన భర్తకు దీని గురించి ఆమె చెప్పగా రైల్వే హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశాడు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ స్టేషన్‌కు రైలు చేరగా ఆర్పీఎఫ్ సిబ్బంది కోచ్‌లోకి వచ్చారు. జవాన్ ప్యాంట్ తడిసి ఉండటాన్ని గమనించారు. ఫొటోలు తీసుకుని వెళ్లిపోయారు. మరోవైపు ఆ జవాన్‌పై ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో ఆ దంపతులు మరోసారి రైల్వే హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశారు. రైలు ఝాన్సీ స్టేషన్‌కు చేరగా ఆర్పీఎఫ్, గవర్నమెంట్ రైల్వే పోలీసులు ఆ కోచ్ వద్దకు చేరుకున్నారు. మూత్ర విసర్జనతో ఇబ్బంది కలిగించిన జవాన్‌పై లలిత్‌పూర్‌లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఆ సైనికుడిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఆ మహిళ ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై జోక్యం చేసుకోవాలని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో), రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేసింది.

## అలకనంద నదిలో పడిపోయిన టెంపో.. 13 మంది దుర్మరణం



ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్ జిల్లాలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఓ టెంపో ట్రావెలర్ అలకనంద నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. కాగా, మరరో 13 మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని హెలికాప్టర్లలో ఎయిర్‌లిఫ్ట్ చేసి రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలించారు. మృతులు, క్షతగాత్రులు ఢిల్లీ శివారులోని నోయిడాకు చెందిన వారు కాగా.. ప్రమాదం జరిగిన సమయంలో టెంపో ట్రావెలర్‌లో దాదాపు 26 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. రుద్రప్రయాగ్ నగరానికి ఐదు కిలోమీటర్ల ముందు బద్రీనాథ్ హైవేపై రైటోలి సమీపంలో టెంపో ట్రావెలర్ అలకనంద నదిలో పడిపోయింది. సమాచారం అందుకున్న పోలీసు యంత్రాంగం, జిల్లా విపత్తు నిర్వహణ, డీడీఆర్ఎఫ్, ఇతర బృందాలు ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి. అయితే, రైల్వేలైన్‌లో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు రక్షించేందుకు నదిలోకి దూకగా.. ఇందులో ఒకరు మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. స్థానిక అడ్మినిస్ట్రేషన్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని పేర్కొన్నారు.

## వాహనదారులకు కాంగ్రెస్ సర్కారు షాక్..

వాహనదారులకు కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్టు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# రూ.20 వేల కోట్లు విడుదల

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసి లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేయదలనున్నారు. అనంతరం 30,000 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకుకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నరేంద్రమోదీ జూన్ 10న మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ పీఎం కిసాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తద్వారా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమచేస్తారు.



**వారణాసి ఈవెంట్‌లో 2.5 కోట్ల మంది రైతులు**

కాగా, 17వ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.20,000 కోట్లు విడుదల చేసే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారణాసిలో ప్రధాని 'సింగిల్ క్లిక్'తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్ధిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

# 'ఇందిరా గాంధీ భారత మాత'.. కేంద్ర మంత్రి సురేష్ గోపి కితాబు

**తిరువనంతపురం:** కేంద్ర మంత్రి సురేష్ గోపి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారత మాత అని కితాబిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సీఎం కరుణాకరన్, మార్క్సిస్ట్ సీనియర్ నేత ఈకే నాయనార్ తన రాజకీయ గురువులని అన్నారు. కేరళలో బీజేపీ నుంచి గెలిచిన ఏకైక ఎంపీ సురేష్ గోపి బుధవారం పున్‌కున్నంలోని కరుణాకరన్ స్మారకం మురళీ మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కరుణాకరన్ స్మారకం సందర్శనకు ఎలాంటి రాజకీయాలు జోడించవద్దని మీడియాను కోరారు. తన గురువుకు నివాళి అర్పించేందుకే ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. కాగా, మార్క్సిస్ట్ సీనియర్ నేత ఈకే నాయనార్, ఆయన భార్య శారద టీచర్ మాదిరిగా కరుణాకరన్, ఆయన భార్య కల్యాణికుట్టి అమ్మతో తమ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి తెలిపారు. జూన్ 12న కుటుంబ సభ్యులతో కలిసి కన్నూర్‌లోని నాయనార్ ఇంటికి కూడా ఆయన వెళ్లారు. మరోవైపు



ఇందిరా గాంధీని భారత మాతగా తాను భావిస్తానని సురేష్ గోపి చెప్పారు. అలాగే కరుణాకరన్‌ను కేరళ కాంగ్రెస్ తండ్రిగా ఆయన అభివర్ణించారు. కరుణాకరన్ ధైర్యవంతమైన పాలకుడని ప్రశంసించారు. లోక్‌సభ ఎన్నికల్లో త్రిసూర్ నుంచి పోటీ చేసిన సురేష్ గోపీ బీజేపీ అభ్యర్థిగా గెలిచారు. ఆయనపై బరిలో నిలిచిన కరుణాకరన్ కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి కే మురళీధరన్ మూడో స్థానానికి పరిమితమయ్యారు.

## కేజ్రీవాల్ కోర్టు వీడియో తొలగించండి.. సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కోర్టు వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఆయన భార్య సునీతా కేజ్రీవాల్‌ను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అలాగే ఆమెతో సహా సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు పంపింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మార్చి 21న అరెస్ట్ చేసింది. మార్చి 28న ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను రెండోసారి హాజరుపరిచినప్పుడు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజాను వ్యక్తిగతంగా ఆయన పరామర్శించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ కూడా ఈ వీడియో క్లిప్‌ను రీట్వీట్ చేశారు. కాగా, కోర్టు వీడియో కాన్ఫరెన్స్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది వైభవ్ సింగ్ ఢిల్లీ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. న్యాయమూర్తులు నీనా బన్సల్ కృష్ణ, అమిత్ శర్మతో కూడిన డివిజన్ బెంచ్ ఈ పిల్‌ను పరిశీలించింది. కేజ్రీవాల్ కోర్టు వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించాలంటూ ఆయన భార్య సునీతా కేజ్రీవాల్‌తోపాటు ఎక్స్, యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. ఈ కేసుపై తదుపరి విచారణను జూలై 9కు వాయిదా వేసింది.

# కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లిన వ్యక్తి

**ముంబై:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున కౌంటింగ్ సెంటర్‌లోకి ఒక వ్యక్తి మొబైల్ ఫోన్ తీసుకెళ్లాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో గెలిచిన ఎంపీ బంధువుపై కేసు నమోదైంది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ముంబై నార్త్-వెస్ట్ నియోజకవర్గం నుంచి కొత్తగా ఎన్నికైన శివసేన ఎంపీ రవీంద్ర వైకర్ బంధువు మంగేష్ పాండిల్కర్ జూన్ 4న గోరేగావ్‌లోని కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లారు. భారత్ జన్ ఆధార్ పార్టీ అభ్యర్థి అరోరా సురీందర్ మోహన్ దీనిపై వాన్రాయ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శివసేన ఎంపీ రవీంద్ర వైకర్ బంధువైన మంగేష్ పాండిల్కర్‌తోపాటు పోలింగ్ సిబ్బంది దినేష్ గురవ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శివసేన (యూబీటీ) అభ్యర్థి అమోల్ కీర్తికర్ కూడా కౌంటింగ్ తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. శివసేన ఎంపీ రవీంద్ర వైకర్ గెలుపును బాంబే హైకోర్టులో సవాలు చేయాలని ఆయన భావిస్తున్నారు. అయితే కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లిన ఎంపీ రవీంద్ర వైకర్ బంధువైన మంగేష్ పాండిల్కర్‌పై ఆయన ఎలాంటి ఫిర్యాదు చేయలేదు.



# త్రిష నా పెళ్లి చెడగొట్టాలని చూసింది..

## హీరో షాకింగ్ కామెంట్స్

సీనియర్ హీరోయిన్ త్రిష దాదాపు అందరూ స్టార్ హీరోల సరసన సినిమాలు చేసింది ఈ చిన్నది. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేసింది ఈ ముద్దుగుమ్మ. దశాబ్దా రెండు దశాబ్దాలుగా సౌత్‌ని ఏలుతున్న హీరోయిన్ గా రాణిస్తుంది త్రిష. యసుపెరుగుతున్న తరగని అందంతో ప్రేక్షకులను మెప్పిస్తుంది ఈ చిన్నది. కమర్షియల్ సినిమాల్లో



నటిస్తూనే మరో వైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి మెప్పించింది ఈ చిన్నది. తెలుగులో త్రిష సినిమాలు తగ్గించింది. అదే సమయంలో తమిళ్ లో వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా అయ్యింది. చాలా కాలం తర్వాత 96 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాతో త్రిష పేరు మారుమ్రోగిందిఇటీవలే పొన్నియన్ సెల్వన్ సినిమాతో మరో హిట్ అందుకుంది . మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది ఇప్పుడు వరుసగా సినిమాలతో బిజీగా మారిపోయింది. ఇదిలా ఉంటే త్రిష మీద ఓ హీరో షాకింగ్ కామెంట్స్ చేశాడు శ్రీరామ్, త్రిష కాంబినేషన్‌లో తొలిసారి 'మనేసెల్లమ్' అనే సినిమా వచ్చింది. ఈ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్ అయ్యారు. తాజాగా శ్రీరామ్ మాట్లాడుతూ.. త్రిషతో తను అన్ని విషయాలు షేర్ చేసుకుంటునాని, అదే విధంగా తన భార్య వందనకు లవ్ ప్రపోజ్ చేసిన విషయం కూడా చెప్పాడట అయితే త్రిష, వందన దగ్గరకు వెళ్లి తన గురించి బ్యాడ్‌గా చెప్పిందట. వాడికి చదువులేదు, మంచోడు కాదు, ఇంగ్లీష్ రాదు%ొ% ఇలా తన గురించి చెడుగా చెప్పిందట. దాంతో శ్రీరామ్ త్రిషను అడిగాడట. దానికి త్రిష పాపం రా.. తను నా ఫ్రెండ్, నీకెళారా ఇచ్చేదని నవ్విందట. అలా తన పెళ్లి చెడగొట్టాలని త్రిష ట్రై చేసిందని చెప్పాడు శ్రీరామ్.

# సల్మాన్ సినిమాకోసం రష్మిక

## అన్ని కోట్లు డిమాండ్ చేస్తుందా.!!



కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ రష్మిక మందన్న టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆతర్వాత వరుస సినిమాలతో బిజీగా మారిపోయింది. తక్కువ సినిమాలతోనే మంచి క్రేజ్ తెచ్చుకోవడంతో పాటు స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. అలాగే తెలుగు సినిమాతోనే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. పుష్ప సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగు తమిళ్ లో స్టార్ హీరోలతో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ చిన్నది. ఇటీవలే యానిమల్ సినిమాతో హిట్ అందుకుంది ఈ బ్యూట దాంతో ఈ బ్యూటీలో అన్ని భాషల్లో క్రేజ్ పెరిగిపోయింది. స్టార్ హీరోల సినిమాలకు ఇప్పుడు ఈ అమ్మడే ఫస్ట్ ఛాయిస్ గా మారిపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది రెమ్యునరేషన్ భారీగా పెంచేసిందని తెలుస్తోంది ప్రస్తుతం రష్మిక పుష్ప 2 సినిమాతో పాటు , హిందీలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్న సికిందర్ సినిమాలోనూ నటిస్తుంది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న 'సికిందర్' సినిమాలో నటించేందుకు రష్మిక మందన్న రూ.15 కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని తెలుస్తోంది.




# శర్వానంద్ 'మనమే' సక్సెస్ సెలబ్రేషన్స్ ట్రైలర్

టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్  ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం మనమే . ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించగా.. కృతి శెట్టి హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం జూన్ 07న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయ తెలిసిందే. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ అంటూ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. మరోవైపు ఈ సినిమా ఇప్పటివరకు రూ.16 కోట్లు వసూళ్లు సాధించి బ్రేక్ ఈవెన్ దిశగా దూసుకుపోతుంది పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రంలో విక్రమ్ ఆదిత్య, సీరత్ కపూర్, ఆయేషా ఖాన్, వెన్నెల కిషోర్, రాహుల్ రవీంద్రన్, రాహుల్ రామకృష్ణ, శివ కందుకూరి, సుదర్శన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించాడు ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విక్రమ్ (శర్వానంద్) ఓ ప్లేబోయ్ లాంటి కుర్రాడు. తనకి ఎలాంటి బరువు, బాధ్యతలు లేవు. లండన్ లో హాయిగా జీవితాన్ని గడుపుతుంటాడు. సుభద్ర (కృతిశెట్టి) విక్రమ్ క్యారెక్టర్ కి పూర్తిగా భిన్నమైన అమ్మాయి. చాలా బాధ్యతగా వుంటుంది. ఒకసారి మాట ఇస్తే ఆ మాట మీద నిలబడుతుంది. ఇలాంటి భిన్న ధృవాలైన విక్రమ్, సుభద్ర అనుకోని పరిస్థితుల్లో ఖుషి (విక్రమ్ ఆదిత్య) అనే ఓ చిన్ని పిల్లాడికి కేర్ టేకర్స్ గా ఉండాల్సివస్తుంది. తర్వాత ఏం జరిగింది? పిల్లాడిని చూసుకోవడంలో ఎలాంటి తిప్పలు పడ్డారు? అసలు పిల్లాడికి కేర్ టేకర్స్ ఉండాల్సిన అవసరం ఎందుకు వచ్చింది ? ఖుషి ఎవరు? విక్రమ్, సుభద్ర, ఖుషిలా ప్రయాణం చివరికి ఏ తీరాలకు చేరింది ? ఇవన్నీ తెరపై చూడాలి.

# వారెవ్వా.. మీనాక్షి మెరుపులు..

ఈ మాత్రం వయ్యారాలు చాలు కుర్రాళ్ళ గుళ్ల కట్టడానికి.. అందం ఉంది.! యాక్టింగ్ కూడా అదిరిపోయే రేంజ్లో చేయగలుగుతుంది. కానీ సరైన సినిమా ఛాన్సులే రావట్లేదు అనుకుంటున్నారు మీనాక్షి చౌదరికి. 7గుంటూరు కారం సినిమాలో.. చాలా చిన్న రోల్‌కి పరిమితం అయి.. అందర్నీ షాక్ అయ్యేలా చేసిన ఈ బ్యూటీ ల్మ్ కెరీర్ ఇప్పుడు కాస్త మారుతున్నట్టు కనిపిస్తోంది ఎందుకంటే.. గుంటూరు కారం సినిమాలోని తన క్యారెక్టర్ లెంత్‌తో సంబంధం లేకుండా.. ఇప్పుడు క్రేజీ ఆఫర్లు రాబట్టుకుంటోంది. ఆ ఆఫర్లతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది మీనాక్షి చౌదరి.. ఇప్పటికే.. దళపతి విజయ్ నటిస్తున్న.. 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాలో హీరోయిన్‌గా చేస్తోంది దాంతో పాటే దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న లక్కీ భాస్కర్ మూవీలో కూడా హీరోయిన్ ఈమె. ఈ రెండు సినిమాలతో పాటు.. మెగా హీరో వరుణ్ తేజ్ మట్కా సినిమా షూట్లో కూడా బిజీగా ఉంది ఈ బ్యూటీ ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. క్రేజీ ఫోజులతో మీనాక్షి కొన్ని ఫోటోను పంచుకుంది.





# టెర్రిఫిక్ లుక్ లో ఉన్ని ముకుందన్

## మార్కో ఫస్ట్ లుక్ విడుదల..!!

ప్రజావినికిడి,(సినిమా):

'జనతా గ్యారేజ్', 'భాగమతి' 'ఖిలాడీ' 'యశోద'మాలికాపురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ఇప్పుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మార్కో. మైఖేల్,ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ జానర్‌లో రానున్న ఈ మూవీ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన మోషన్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. 2024లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ హై బడ్జెట్ యాక్షన్ మూవీని క్యూబ్స్ ఎంటర్‌టైనర్ బ్యానర్‌పై షరీఫ్ మహ్మద్ అబ్దుల్ గదాఫ్ నిర్మిస్తుండగా.. ప్రేమమ్ సినిమా హీరో నివిన్ పాలీ ఈ మూవీలో కీ రోల్ ప్లే చేస్తున్నారు. కెజిఎఫ్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బర్సూర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. లేటెస్ట్ గా విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ కు మంచి ఆదరణ లభిస్తోంది. రక్తపు మరకలతో సీరియస్ లుక్ లో కత్తి ని పట్టుకొని ఉన్ని ముకుందన్ లుక్ టెర్రిఫిక్ గా ఉంది. ఈ పోస్టర్ చూస్తుంటే సినిమా ఎలా ఉండబోతోందో ఒక అంచనా కు వస్తున్నారు ప్రేక్షకులు. త్వరలో ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేయబోతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613